# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

మంగళవారం 7 అక్టోబర్ 2025 | పేజీలు : 10




# ప్రపంచంలోనే అతిపెద్ద సేవా సంస్థ ఆర్ఎస్ఎస్



ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా, సోమవారం ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పథసంచలన్ నిర్వహించారు. హిందూ సంఘటన ద్వారానే దేశం రక్షించబడుతుందని, హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్ ద్వారా ఆర్ ఎస్ ఎస్ కృషి చేస్తుందని ఆర్ఎస్ఎస్ ముఖ్య వక్త ఆముద వెంకటేశం అన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా వెల్దుర్తి మండల, కేంద్రంలో పట్టణ శాఖ ఆద్వర్యంలో

# స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారులు సిద్ధంగా ఉండాలి

ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

ప్రతి ఒక్కరూ నియమావళికి లోబడి ఉండాలి

జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్.



# కాంగ్రెసోళ్లు ఓట్లు అడిగితే గల్లలు పట్టి నిలదీయండి

–గాంధీల పేర్లు చెప్పి, బాండు పేపర్లు పంచి, కుర్చీల కూర్చొని తెలంగాణ గుండెలపై తన్నుతున్నరు

–పెంచుతామన్న పించన్లు పెంచక కేవలం ఒక్క ముసలవ్వకే 22 నెలల్లో ఈ ప్రభుత్వం 44 వేలు బాకీ పడింది

–విచ్చలవిడి బెల్ట్ షాపులతో తాగుబోతు తెలంగాణ చేసిండు

–కొత్తగా ఏర్పాటు చేయబోయే బ్రేవరీలతో గరీబోళ్ల బతుకులు ఆగమే

–రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయని చేతకాని ప్రభుత్వం రేవంత్ సర్కారు

–సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టుల పునరుద్ధరణకు పాదయాత్ర చేపడుతాం

–8 మంది కాంగ్రెస్, 8 మంది బిజెపి ఎంపీలతో రాష్ట్రానికి ఉపయోగం గుండు సున్నా

–వట్పల్లిలో రోడ్లకు గుంతలు పూడ్చని రేవంత్, జనాలే లేని ఫ్యూచర్ సిటీ కోసం ఆరు లైన్ల రోడ్లు వేస్తున్న మోసకారి

–తెలంగాణ ప్రజలు 'కాంగ్రెస్ పోవాలి కెసిఆర్ రావాలి అని కోరుతున్నారు

–మన కార్యకర్తలపై కేసులు పెడితే పింక్ బుక్కులో రాసుకోండి

–చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకైన దసరా స్ఫూర్తితో మనం కాంగ్రెస్ పై పోరాటం చేయాలి



రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఓట్లు అడిగితే మీరు ఇస్తామన్నా ఆరు గ్యారెంటీలు ఎప్పుడు ఇస్తారో చెప్పాలని కాంగ్రెస్ నాయకుల గల్లలు పట్టి నిలదీయాలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గ పరిధిలోని వట్పల్లి మండలంలో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన 'దసరా అలయ్ బలయ్' వేడుకల్లో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల ముందు గాంధీల పేర్లు చెప్పి 6 గ్యారంటీలు అమలు చేస్తాం అని బాండ్ పేపర్లు పంచి, తెలంగాణ ప్రజల గుండెలపై తన్నుతున్నరు.

# ఛాత్రోపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం

**మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 06 :** గత 25 సంవత్సరాల క్రితం కలిసి పని చేసి ఎక్కడెక్కడో విధులలో స్థిరపడ్డ చాత్రోపాధ్యాయులు ఒకే చోట కలిస్తే ఆ ఆనందానికి అవధులు ఉండవు. అదే మెదక్ కేంద్రంగా జిల్లా విద్యా శిక్షణా సంస్థ, మెదక్ నందు 2001-2003 బ్యాచ్ పూర్వ ఛాత్రోపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం ఘనంగా నిర్వహించారు. అప్పటి ప్రధానాచార్యులు డా. యల్. విజయ కుమారి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు లక్ష్మారెడ్డి, లింగమూర్తి, మహదేవ్, తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి 10 జిల్లాల నుండి విచ్చేసిన ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు. అధ్యాపక బృందం స్ఫూర్తిదాయక సందేశాలతో మరొక్కసారి తమ శిష్యులకు మార్గనిర్దేశనం చేశారు. అప్పటి అధ్యాపకులైన రమేష్ బాబు యు.ఎస్. ఏ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొని అందరినీ ఉత్తేజితులను చేశారు. పూర్వ ఛాత్రోపాధ్యాయులు అప్పటి మధుర స్మృతులను నెమరు




వేసుకొని రోజంతా ఉల్లాసంగా, ఆనందంగా గడిపారు. సామాజిక స్పృహ బాధ్యతలతో సమాజ అభివృద్ధికై అహర్నిశలు పాటుపడుతూ లక్ష్య సాధనలో పురోగమిస్తామని పునరుద్ఘాటించారు.

# నిందితుల అరెస్ట్ వ్యాపార విభేదాల నేపథ్యంలో హత్య

**మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 06:** మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగ్సన్ పల్లి గ్రామానికి చెందిన షేరి మహబూబ్ సర్దార్ హత్య కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు మెదక్ రూరల్ సీఐ జర్జ్ తెలిపారు.నిందితుల వివరాలు :1: కర్ర విట్టల్ దుర్గయ్య, వయస్సు: 45 సంవత్సరాలు.2: కర్ర రాజమణి విట్టల్, వయస్సు: 40 సంవత్సరాలు. 3: కర్ర యాదగిరి విట్టల్, వయస్సు: 25 సంవత్సరాలు. 4: కర్ర మహేష్ విట్టల్, వయస్సు: 23 సంవత్సరాలు. దర్యాప్తులో భాగంగా సేకరించిన సాక్ష్యాధారాలు, వాంగ్మూలాలు, మరియు ఇతర ఆధారాల ప్రకారం, మృతుడు షేరి మహబూబ్ సర్దార్ మరియు నిందితులు కర్ర విట్టల్, కర్ర రాజమణి, కర్ర యాదగిరి, కర్ర మహేష్ (1 నుండి 4) మధ్య వ్యాపార పోటీ కారణంగా పాత విభేదాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి సుమారు 8:00 గంటల సమయంలో, ఏడుపాయల 1వ బ్రిడ్జి సమీపంలో, నిందితులు 1 నుండి వరకు ఉద్దేశపూర్వకంగా మృతుడు మహబూబ్‌పై దాడి చేసి, చేతులతో కొట్టి, నేలకేసి తోసి, కాళ్లతో ఛాతిపై తన్నడం, గుద్దడం ద్వారా తీవ్ర గాయాలు కలిగించారు. అనంతరం మృతుడు చికిత్స కోసం సూఫీ




ఆసుపత్రి, మెదక్ కు తరలించగా, చికిత్స పొందుతూ మరణించాడు. దర్యాప్తులో భాగంగా లభించిన నిందితుల ఒప్పుకోలు, సాక్షుల వాంగ్మూలాలు, మరియు వైద్య ఆధారాల ఆధారంగా, 1 నుండి 4 వరకు నిందితులు పాత విభేదాలు మరియు వ్యాపార పోటీ కారణంగా షేరి మహబూబ్‌ను హత్య చేసినట్లు నిర్ధారించబడింది అని మెదక్ రూరల్ సీఐ జర్జ్ తెలిపారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద సేవా సంస్థ ఆర్ఎస్ఎస్

**వెల్దుర్తి ప్రజాజ్యోతి అక్టోబర్ 06** ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా, సోమవారం ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పథసంచలన్ నిర్వహించారు. హిందూ సంఘటన ద్వారానే దేశం రక్షించబడుతుందని, హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్ ద్వారా ఆర్ ఎస్ ఎస్ కృషి చేస్తుందని ఆర్ఎస్ఎస్ ముఖ్య వక్త ఆముద వెంకటేశం అన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా వెల్దుర్తి మండల, కేంద్రంలో పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి ప్రధాన విధుల గుండా, బస్టాండ్ వరకు స్వయంసేవకులు సోమవారం పద సంచలన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆముద వెంకటేశం మాట్లాడుతూ 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని తెలిపారు. హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు. హిందుత్వం జీవన విధానం,



విశ్వశాంతికి ఆధారం అని ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత, కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని ఆర్ ఎస్ ఎస్ ఈ దేశ పరిరక్షణకు, వ్యక్తి నిర్మాణానికి, హిందుత్వ పరిరక్షణకు చేపడుతున్న చర్యలు అందరూ స్వాగతించాలని కోరారు. దేశ వ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆర్ ఎస్ ఎస్ ను ప్రజలకు చేరువ చేసిందని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమం లో అరికల వెంకటేశం, టైలర్ పోచయ్య, ఆర్ఎస్ఎస్ విభాగ్ శివకృష్ణ, కుస్తీ బాలకిషన్, అంగడిపేట్ శ్రీనివాస్ గౌడ్, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వరద నష్టం అంచనాకు కేంద్ర బృందం మెదక్ జిల్లాలో పర్యటన ఖరారు.

**సుదీర్ఘంగా వివరించనున్న జిల్లా పాలన యంత్రాంగం**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 06 :** వరద నష్టంపై కేంద్ర బృందం పర్యటన రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ,ఎన్నికల నియమ నిబంధనలకు లోబడి ఉంటుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు .వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి నష్టం అంచనా వేయనుందన్నారు. మెదక్ మండలం, నిజాంపేట మండలం , రామాయంపేట మండలం, హవేలీ ఘనపూర్ మండలం ,పాపన్నపేట మండలంలలో పర్యటన కొనసాగుతుందన్నారు. ఈ బృందంలో ఆర్థిక శాఖ, వ్యవసాయ శాఖ, రోడ్లు, రహదారుల శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ విభాగాలకు చెందిన అధికారులు ఉన్నారని, కేంద్ర బృందం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి అధికారులతో నేరుగా మాట్లాడనుందన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారులు సిద్ధంగా ఉండాలి

**ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**ప్రతి ఒక్కరూ నియమావళికి లోబడి ఉండాలి**

**జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్.**



**తూప్రాన్ ప్రజాజ్యోతి అక్టోబర్ 6** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు జరుగుతున్నాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం జిల్లాలోని తూప్రాన్ పట్టణంలో నోబుల్ కాలేజీ లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జడ్పిటిసి ఎంపిటిసి, ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి తూచ తప్పకుండా అమలు చేయాలని, ఎన్నికల నిర్వహణ సజావుగా సాగేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, మండల స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కొరకు మండల తహసిల్దార్ల ను నోడల్ అధికారులుగా నియమించడం జరుగుతుందన్నారు. ఓట్లు లెక్కింపు ప్రక్రియ పూర్తి అయి ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, ప్రతి ఒక్కరూ నియమావళికి లోబడి ఉల్లంఘించినట్లయితే చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెసోళ్లు ఓట్లు అడిగితే గల్లలు పట్టి నిలదీయండి

-గాంధీల పేర్లు చెప్పి, బాండు పేపర్లు పంచి,
కుర్చీల కూర్చొని తెలంగాణ గుండెలపై తన్నుతున్నరు
-పెంచుతామన్న పింఛన్లు పెంచక కేవలం ఒక్క
ముసలవ్వకే 22 నెలల్లో ఈ ప్రభుత్వం 44 వేలు బాకీ పడింది
-విచ్చలవిడి బెల్ట్ షాపులతో తాగుబోతు తెలంగాణ చేసిండు
-కొత్తగా ఏర్పాటు చేయబోయే బ్రేవరీలతో గరీబోళ్ల బతుకులు ఆగమే
-రైతులకు సకాలంలో యూరియా సరఫరా
చేయని చేతకాని ప్రభుత్వం రేవంత్ సర్కారు
-సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టుల
పునరుద్ధరణకు పాదయాత్ర చేపడుతాం
-8 మంది కాంగ్రెస్, 8 మంది బిజెపి
ఎంపిలతో రాష్ట్రానికి ఉపయోగం గుండు సున్నా
-వట్పల్లిలో రోడ్లకు గుంతలు పూడ్చని రేవంత్,
జనాలే లేని ఫ్యూచర్ సిటీ కోసం ఆరు లైన్ల రోడ్డు వేస్తున్న మోసకారి
-తెలంగాణ ప్రజలు 'కాంగ్రెస్ పోవాలి కెసిఆర్ రావాలి అని కోరుతున్నారు
-మన కార్యకర్తలపై కేసులు పెడితే పింక్ బుక్కులో రాసుకోండి
-చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకైన దసరా స్ఫూర్తితో మనం కాంగ్రెస్ పై పోరాటం చేయాలి

**అందోలు, అక్టోబర్06 (ప్రజా జ్యోతి):** రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఓట్లు అడిగితే మీరు ఇస్తామన్నా ఆరు గ్యారెంటీలు ఎప్పుడు ఇస్తారో చెప్పాలని కాంగ్రెస్ నాయకుల గల్లలు పట్టి నిలదీయాలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గ పరిధిలోని వట్పల్లి మండలంలో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన 'దసరా అలయ్ బలయ్' వేడుకల్లో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల ముందు గాంధీల పేర్లు చెప్పి 6 గ్యారంటీలు అమలు చేస్తాం అని బాండ్ పేపర్లు పంచి, తెలంగాణ ప్రజల గుండెలపై తన్నుతున్నరు. రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ, బట్టి విక్రమార్క, సోనియాగాంధీ లు కలిసి బాండ్ పేపర్లు పంచి తెలంగాణ ప్రజలను మోసం చేశారన్నారు. డిసెంబర్లో ఇందిరమ్మ రాజ్యం రాగానే పింఛన్ 4000 లకు పెంచుతాం అన్నారు. కానీ ఇప్పటికీ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడిచిన ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. కేవలం మన ముసలివ్వలకే కాంగ్రెస్ ప్రభుత్వం 22 నెలలకు 44000 బాకీ పడ్డది. రేవంత్ వచ్చినంక కొత్త పెన్షన్లు ఇచ్చుడు ఏమో కానీ రెండు లక్షల పెన్షన్లకు కోత పెట్టిండు. నడిమిట్ల నడిమిట్ల రెండు నెలల పెన్షన్ ఎగ గొట్టిండు. మహాలక్ష్మి పథకం కింద ఆడపడుచులకు, చెల్లెమ్మలకు, అక్కలకు ఇస్తామన్న రూ. 2500 ఎటు పోయిందో కాంగ్రెసోల్లు చెప్పాలన్నారు. కోడలుకూ ఇస్తం, అత్తకూ ఇస్తం అని ఎవరికీ ఇవ్వలేదన్నరు. 18 సంవత్సరాలు నిండిన తెలంగాణ ఆడబిడ్డలకు ఈ ప్రభుత్వం 55000 బాకీ పడ్డదన్నరు. ఈ స్థానిక ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ బాకీ పడ్డ 'బాకీ కార్డులు' ఊరురా పంచుతూ కాంగ్రెస్ పనితీరును ఎండగట్టాలని బిఆర్ఎస్ కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ వాళ్ళు ఎవరు ఓట్లు అడగడానికి వచ్చినా ఈ బాకీ పడ్డ సొమ్ము ఇచ్చిన తర్వాతే వోటడుగుమని నిలదీయాలన్నారు. చదువుకునే ఆడపిల్లలకు స్కూటీలు ఇవ్వలేదు. మహిళలను కోటీశ్వరులను చేయలేదు. ఆడపడుచుల పెళ్లిళ్లకు తులం బంగారం ఇచ్చుడు దేవుడెరుగు ఇచ్చే లక్ష రూపాయలే పిల్లలు పుట్టినంక వస్తున్నాయన్నారు. ఆందోలు నియోజకవర్గానికి 1,20,000 ఎకరాలకు నీరు అందించేందుకు సంగమేశ్వర-బసవేశ్వర ప్రాజెక్టులను కెసిఆర్ ప్రారంభిస్తే కాంగ్రెస్ వచ్చినంక వీటిని బంద్ చేసిందన్నారు. ఈ ప్రాంత రైతుల మేలు కోసం సంగమేశ్వర బసవేశ్వర పునరుద్ధరణకు పెద్ద ఎత్తున పాదయాత్ర చేపడుతాం అన్నారు. కెసిఆర్ పదేండ్ల పాలనలో తెలంగాణ సగం దేశానికి అన్నం పెట్టే దాన్యాదారంగా రూపొందిందని, అందుకు భిన్నంగా రేవంత్ సర్కారు రైతు నడ్డి విరుస్తుందన్నారు. కొత్తగా బ్రీవరీలు ఏర్పాటు చేస్తారంట.. రాష్ట్రంలో కొత్తగా బ్రేవరీలు ఏర్పాటు చేసి తెలంగాణను తాగుబోతు తెలంగాణ గా మార్చేందుకు రేవంత్ సర్కారు కుట్రలు చేస్తుందన్నారు.



విచ్చలవిడి బెల్టు షాపులతో ఇప్పటికే తెలంగాణ తాగుబోతు తెలంగాణగా మార్చిందని కొత్తగా ఈ బ్రీవలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలను ఆర్థికంగా నడ్డి విరిచేందుకు ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు. ఎక్కడపడితే అక్కడ బీర్లు తయారు చేసి అక్కడికక్కడే అమ్మే ఈ బ్రీవరీలతో తెలంగాణ సగటు ప్రజలకు తీరని నష్టం వాటిల్లుతుందన్నారు. కాంగ్రెస్ వస్తే బెల్ట్ షాపులు బందు చేస్తుందని ప్రగల్బాలు పలికి, మద్యం అమ్మకాలపై నియంత్రణ చేస్తాం అని చెప్పిన కాంగ్రెస్ ఎక్సైజ్ శాఖ తో ప్రత్యేక మీటింగ్లు పెట్టిమరీ తక్కువ అమ్మితే సస్పెండ్ చేస్తామని బెదిరిస్తుందని ఎద్దేవా చేశారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అంటూ బిజెపి మోసం సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ అంటూ బిజెపి సర్కారు తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. బిజేపి సర్కారు ఉత్తర భారతంలో అధికంగా పండే గోధుమలకు మద్దతు ధర ఎక్కువ పెంచి, దక్షిణ భారతంలో ముఖ్యంగా తెలంగాణలో అధికంగా పండే వడ్లకు మద్దతు ధర తక్కువ చేసి అసమానత్వం ఎందుకు చూపెడుతుందో తెలంగాణలో ఉన్న బిజెపి ఎంపీలు చెప్పాలన్నారు. ప్రాంతీయ పార్టీలు బలంగా ఉంటే ఢిల్లీ మెడలు వంచవచ్చు అని అన్నారు. రాష్ట్రం నుండి 8 మంది కాంగ్రెస్ ఎంపీలు 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి తెలంగాణకు ఏం ఉపయోగమేముందో చెప్పాలన్నారు. 8 ప్లస్ 8 ఈక్వల్ టు 16 కావాలి కానీ ఈ ఇరు పార్టీల పనితనం గుండు 0 అని వివరించారు. తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ, తెలంగాణను తెచ్చిన పార్టీ కెసిఆర్ పార్టీ అయిన బిఆర్ఎస్ పార్టీయే తెలంగాణకు శ్రీరామరక్ష అని ఉద్ఘాటించారు. మట్టి పనికైనా.. ఎట్టిపనికైనా.. మనోడుండాలి అనే సామెత తెలంగాణలో ఉంది. తెలంగాణకు ఎమ్మెల్యే అయినా.. ఎంపీ అయినా.. గులాబీ కండువా వాడే ఉండాలని, అట్లయితేనే తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి జరుగుతదని తెలంగాణ ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారన్నారు. ఆర్ఆర్ టాక్స్ కట్టడంలో రేవంత్ మూటలు మోస్తూ బిజీగా ఉన్నాడు రేవంత్ తెలంగాణ ప్రజల సంక్షేమం గాలికి వదిలేసి ఆర్ఆర్ టాక్స్ కట్టడం కోసం మూటలు మోస్తూ బిజీగా ఉన్నాడని హరీష్ రావు విమర్శించారు. తన సీఎం కుర్చీని కాపాడుకోవడానికి దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగితే అక్కడికి రేవంత్ తెలంగాణ ప్రజల సొమ్ము తీసుకు వెళుతూ కాంగ్రెస్ అధిష్టానానికి మూటలు అప్పజెబుతున్నాడని దీనిని తెలంగాణ ప్రజలు ఎదిరించకపోతే రాష్ట్రం నష్టపోతుందన్నారు. 42 శాతం రిజర్వేషన్ అని బీసీలను రేవంత్ రెడ్డి మోసం చేసిండు రిజర్వేషన్ల సాకుతో ఎలక్షన్లు ఎప్పుడు జరుగుతాయా అనే సందిగ్ధం ఏర్పడింది. ఎలక్షన్ల ముందు రజనీకాంత్.. ఎలక్షన్ల తర్వాత గజినీకాంత్ గా రేవంత్ మారాడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఎండగడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో అలయ్ బలయ్ సమావేశ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే చింత ప్రభాకర్, టి యు డబ్ల్యూ జే వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ, సంగారెడ్డి జిల్లా మాజీ చైర్పర్సన్ మంజుశ్రీ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ జెడ్పీ చైర్మన్ బాలయ్య, పటాన్చెరు నియోజకవర్గ ఇన్చార్జి ఆదర్శ్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, మామిండ్ల రాజెందర్, సదాశివ పేట సాగర్, వెంకన్న, మాణిక్యం, నాగభూషణం, మాణిక్ రెడ్డి, ప్రభాకర్ తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## హరీష్ రావు గురి అంతా రేవంత్ పైనే

-అందోలులో హరీష్ పర్యటన సందర్భంగా స్థానిక మంత్రి పై పెదవి విప్పని వైనం
-వట్పల్లి రోడ్లు బాలేదంటూ.. అందుకు సీఎం రేవంత్ రెడ్డినే కారకుడంటూ వ్యాఖ్యలు
స్థానిక ఎన్నికల ముందు ఆందోలుకు హరీష్ రావడం బిఆర్ఎస్ కు ప్లస్ అవుతుందా? మైనస్సా..



**అందోలు, అక్టోబర్06, (ప్రజా జ్యోతి):** అందోలులో దసరా అలాయ్ బలయ్ వేడుకలకు హాజరైన సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు స్థానిక సమస్యలపై స్పందిస్తూ స్థానిక మంత్రిని పల్లెత్తు మాటైనా అనకుండా వట్పల్లి రోడ్ల అద్వాన్న పరిస్థితికి సీఎం రేవంత్ రెడ్డియే కారణమంటూ మాట్లాడడం నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. సోమవారం ఆందోలు నియోజకవర్గ పరిధిలోని వట్టిపల్లి మండల కేంద్రంలో హరీష్ రావు మాట్లాడిన తీరుతో ఆయన గురి అంత రేవంత్ రెడ్డి పైనే ఉందన్నట్టుగా ఉంది. అందోలు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో వట్పల్లిలో నిర్వహించిన దసరా అలయ్ బలయ్ వేడుకలకు హాజరైన సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నింపే ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ అమలు చేస్తానన్న హామీలపై ప్రశ్నల వర్షం కురిపించారు. అయితే ఆందోలు నియోజకవర్గ పరిధిలోని సమస్యలపై హరీష్ రావు స్పందిస్తూ స్థానిక మంత్రి దామోదర రాజనర్సింహ పై పల్లెత్తు మాట కూడా అనకుండా కేవలం రేవంత్ రెడ్డినే కారణమంటూ మాట్లాడడం నియోజకవర్గంలో చర్చనీయాంశమైంది. అందోల్ ఐబి చౌరస్తా నుంచి వట్టిపల్లి మీదుగా మెటల్ కుంట చౌరస్తా వరకు ఉన్న రోడ్డు అద్వాన్నంగా మారింది. రోడ్డుపై మోచేతిలోతు గుంతలు ఏర్పడ్డాయి. అలై బలై వేడుకలకు వస్తూ ఉంటే నేను ప్రోగ్రాం వరకు ముట్టుతనా..? లేదా..? ఎక్కడైనా బండి విరిగి పడుతుందా..? అనిపించింది. అంటూ ఈ విషయం రేవంత్ సర్కారు పట్టించుకోవడంలేదని, ఆందోలు రోడ్లు బాగు చేయడంలో స్థానిక మంత్రి ప్రమేయం ఉండదేమో అన్నట్లుగా మాట్లాడడం పట్ల ప్రజలు పెదవి విరుస్తున్నారు. సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టుల విషయంలో కూడా హరీష్ రావు స్థానిక మంత్రిపై పెదవి విప్పలేదు. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా హరీష్ రావు ఆందోలులో పర్యటించడం మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ కు, బిఆర్ఎస్ పార్టీకి ప్లస్ అవుతుందా? మైనస్ అవుతుందా? అనేది సంశయంగా మారింది.

## ఎస్జిఎఫ్ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థులు

**కరీంనగర్ :** స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠ శాలలోని ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు అర్హత సాధించారని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ప్రశాంత్ తెలిపారు. ఇటీవల కరీంనగర్ పట్టణంలోని అంబేద్కర్ స్టేడియం లో జిల్లా ఎస్.జి.ఎఫ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా ఎస్.జి.ఎఫ్ అండర్ 17 బాలబాలికల బాక్సింగ్ చాంపియన్షిప్ పోటీలలో పారమిత పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న ఎమ్. తనుశ్రీ 54-57 కిలోల విభాగంలో పదవ తరగతి చదువుతున్న పి.సిస్రిమిత రెడ్డి 75-80 కిలోల విభాగంలో, జి. సాకేత్ రెడ్డి